ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 5-3-2025 సమయం 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్.ఎల్.బి.సి సొరంగంలో బురదను తొలగించే కన్వేయర్ బెల్టు తిరిగి పని చేయడంతో అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు.
2. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తొలిసారిగా ఈ సాయంత్రం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లాంచనంగా విడుదల చేస్తారు.
3. మెదక్, ఆదిలాబాద్, నిజామాబాదు, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల ఓట్ల లెక్కింపు మూడవ రోజు కొనసాగుతోంది. 11 రౌండ్ల లెక్కింపు పూర్తయ్యే సరికి బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిపై 5 వేల 110 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు.
4. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈ ఉదయం ప్రారంభమయ్యాయి.

ఎస్ ఎల్ బీ సీ టన్నెల్

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట SLBC సొరంగంలో బురదను తొలగించే కన్వేయర్ బెల్టు తిరిగి పని చేయడంతో సహాయక చర్యలు మరింత ముమ్మరమయ్యాయి. పనులకు కీలకమైన పరికరాలను అధికారులు సిద్ధం చేశారు. ఈ కన్వేయర్ బెల్టు ద్వారా గంటకు 800 టన్నుల బురదను బయటకు తీసుకువచ్చే అవకాశం ఉంది. ప్లాస్మా , గ్యాస్ కటింగ్ తో శిథిలాలను తొలగించే ప్రక్రియ తుది దశకు వచ్చింది. నల్లమల అడవుల ఉపరితల భాగం నుంచి వచ్చే నీటి ధారలతో ఈ సొరంగంలో బురదమయంగా మారింది. సహాయక చర్యలకు

ఆటంకంగా మారుతున్న నీటిని ఎప్పటికప్పుడు పంపుల ద్వారా బయటకు పంపిస్తున్నారు. సొరంగంలో నీటిని , శిథిలాలను బయటకు పండంతోపాటుగా బురదను తొలగించే ప్రక్రియ ప్రారంభం కానుండటంతో సహాయ చర్యల్లో మరింత ముందడుగు పడినట్లయిందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

సౌండ్ బైట్

కాగా, గ్రౌండ్ పేనిట్రేటింగ్ రాడార్ ద్వారా కార్మికులు ఉన్నట్లుగా గుర్తించిన ప్రదేశాల్లో తవ్వకాలు జరుగుతున్నాయి. గత 12 రోజుల క్రితం టన్నెల్ కుంగిపోవడంతో 8 మంది కార్మికులు చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే.

పీటీసీ...నాగర్ కర్నూలు

సీతారామ ప్రాజెక్టు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తొలిసారిగా ఆ సాయంత్రం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేస్తారు. వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ తో కలసి ఏన్కూరు వద్ద కాల్వను సందర్శించి పూజలు చేస్తారు. ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం , మహబూబాబాద్ జిల్లాల్లోని 9.02 లక్షల ఎకరాలకు సాగు నీరందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాజెక్టును నిర్మించింది. గోదావరి జలాలు గత రాత్రే కమలాపురం వద్ద మూడవ పంప్ హౌస్ కు చేరుకున్నాయి.అక్కడి నుంచి అన్నపురెడ్డిపల్లి , చంద్రుగొండ, జూలూరుపాడు మండలాల మీదుగా ఈ సాయంత్రం ఖమ్మం జిల్లాలోకి ప్రవేశించనున్నాయి.

పీటీసీ...ఖమ్మం

ఎమ్.ఎల్.సి - కరీంనగర్

మెదక్, ఆదిలాబాద్, నిజామాబాదు, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల ఓట్ల లెక్కుంపు ఈరోజు మూడవ రోజు కూడా కొనసాగుతోంది. మొదటి ప్రాధాన్యత ఓట్లు 11 రౌండ్ల లెక్కింపు ముగిసే సరికి బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి 5 వేల 110 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. అంజిరెడ్డికి 75 వేల 675 ఓట్లు , సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డికి 70 వేల 565 ఓట్లు వచ్చాయి. కాగా ఇప్పటి వరకు ఎవరికి నిర్ధారిత ఓట్లు రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రారంభించారు. ఇప్పటి వరకు 25 మంది అభ్యర్థులను ఎలిమినేట్ చేశారు. తుది ఫలితం ఈ రాత్రి వెల్లడించే అవకాశం ఉంది.

పిటిసి కరీంనగర్

మంత్రివర్గ సమావేశం

రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం రేపు మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతుంది.బడ్జెట్ సమావేశాలు, ఎస్సీల వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, రీజనల్ రింగ్ రోడ్డు వరకు హెచ్ఎండీఏ విస్తరణ, పంచాయతీ ఎన్నికల నిర్వహణ తదితర అంశాలను ఆ సమావేశంలో చర్చిస్తారని భావిస్తున్నారు.

డెస్క్

లీడ్ ఇంటర్

రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈ ఉదయం ప్రారంభమయ్యాయి. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు అయిదు నిమిషా లోపు ఆలస్యంగా వచ్చినప్పటికీ అనుమతిస్తున్నారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలకు దాదాపు 10

లక్షల మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. రాష్ట్రంలోని అన్ని పరీక్షా కేంద్రాలలో CCTV కెమెరాలు అమర్చడంతో ఈసారి ఇంటర్ పరీక్షలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. సెంట్రల్ BIE కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఈ పరీక్షలను పర్యవేక్షిస్తారు .

HYD INTER

హైద్రాబాద్ జిల్లాలో మొదటి రోజు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పేపర్ -1 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా 244 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.గతంలో ఒక్క నిమిషం ఆలస్యం నిబంధన ను ఇంటర్ బోర్డు సడలించింది దీంతో ఉదయం 9 గంటల 5 నిమిషాల వరకు విద్యార్థులను అనుమతించారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టు దట్టమైన భద్రత నడుమ పరీక్షలు జరిగాయి.

PTC

ఇంటర్ పరీక్షలు-మంచిర్యాల

మంచిర్యాల జిల్లాలో 23 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నాయి. గతంలో కంటే భిన్నంగా, అభ్యర్థులు పరీక్ష హాలుకు చేరుకునేందుకు 5 నిమిషా లోపు అదనపు సమయం ఇచ్చారు.

పీటీసీ...మంచిర్యాల

ఇంటర్-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలోని 20 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. ఐదు నిమిషా లోపు వచ్చిన విద్యార్థులను కూడా పరీక్షా కేంద్రాల్లోలకి అనుమతిస్తున్నారు. ప్రతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది.

పీటీసీ...మహబూబాబాద్

ఇంటర్ - రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 16 పరీక్ష కేంద్రాల్లో  ఇంటర్ పరీక్షలు  ప్రారంభం అయ్యాయి. పరీక్షల నిర్వహణకు అవసరమై న ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా  తెలిపారు.

పీటీసీ...రాజన్న సిరిసిల్ల

ఇంటర్ ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ జిల్లాలో 13 కేంద్రాల్లో ఇంటర్మీడియెట్ పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నిషేద ఆజ్నలు విధించారు. జిల్లా కలెక్టర్ దోత్రే, ఇంటర్మీడియెట్ జిల్లా అధికారి కళ్యాణి కొన్ని పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు.

పిటిసి

చిరుధాన్యాలు

చిరుధాన్యాల సాగు రైతులకు అన్ని విధాల లాభదాయకమని , విత్తనాలు తక్కువ ధరకే లభించడంతో పాటు తక్కువ నీరు,ఎరువులతో పండించవచ్చని భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ  డైరెక్టర్  టి.సత్యవతి అన్నారు. చిరుధాన్యాల సాగుపై నిన్న  హైదరాబాద్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన సదస్సులో ఆమె మాట్లాడుతూ , రైతులు తమ ఉత్పత్తులకు సొంతంగా మార్కెటింగ్ చేసుకోగలిగితే దళారీల బెడదను అధిగమించవచ్చని సూచించారు. అధిక దిగుబడిని ఇచ్చే చిరుధాన్యాల విత్తనాలను తమ సంస్థ ద్వారా విక్రయిస్తున్నామని చెప్పారు. పంటకోత , నూర్పిడి, శుద్ధి చేయడ లాంటి ప్రక్రియలకు పరికరాలు సిద్ధంగా ఉన్నాయని  తెలిపారు.

డెస్క్

బేటి బచావ్ – బేటి పడావ్

దేశంలో లింగ నిష్పత్తి సమస్యను అధిగమించి , బాలిక విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బేటీ బచావో...బేటీ పడావో పథకం వనపర్తి జిల్లాలో మంచి ఫలితాలను సాధిస్తోంది. దీనిపై బాలిక విద్యాభివృద్ధి జిల్లా అధికారి శుభలక్ష్మి ఆకాశవాణితో మాట్లాడుతూ...

(సౌండ్ బైట్ : శుభలక్ష్మి)

పిటిసి వనపర్తి

ఎండలు

రాష్ట్రం వ్యాప్తంగా వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. నిన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 39.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పెద్ద జిల్లా సుల్తానాబాద్ 39.3 డిగ్రీలతో రెండవ స్థానంలో నిలిచింది. హైదరాబాద్ లో నాలుగు రోజుల్లోన నాలుగు డిగ్రీలు పెరిగింది.అన్ని జిల్లాల్లో 38-39 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని , వచ్చే రెండు రోజుల్లో పరిస్థితి ఇలాగే ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. డెస్క్

సీఎస్

భూక్రమబద్ధీకరణ పథకం (ఎల్ ఆర్ఎస్) కోసం అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. గతంలో నామమాత్రం రుసుం చెల్లించిన వారి దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని నిన్న నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో సూచించారు. క్రమబద్ధీకరణకు ఈనెల 31వ తేదీ వరకు రుసుం చెల్లించిన వారికి రాయితీపై అవగహన కల్పించాలని అన్నారు. మే 4న జరిగే నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కూడా కలెక్టర్లతో పాటు ఎస్పీలు , సీపీలను ఆదేశించారు.

డెస్క్

భూముల అమ్మకం-హరీష్

ప్రభుత్వ భూములు అమ్మే ప్రసక్తిలేదని ఎన్నికల ముందు , గెలిచిన తర్వాత శాసనసభ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పి , భూముల అమ్మకానికి సిద్ధమవుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ పేరుతో వేలం పాట నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవతోందని ఎక్స్ వేదికగా వివరించారు. పదేళ్ల బీఆర్ ఎస్ పాలనలో అద్భుత ప్రగతి సాధించిన రాష్ట్రం 14 నెలల కాంగ్రెస్ పాలనలో బాగా వెనుకబడి పోయిందని విమర్శించారు.

డెస్క్

నిమ్స్

నిమ్స్ కు రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని , ఆ ప్రకారమే మెరుగైన వైద్యసేవలు అందించించేందుకు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటోందని నిమ్స్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు భూషణ్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. 2024లో సుమారు 9.2 లక్షల మంది చికిత్స పొందారని, 2022 కంటే ఇది 2.2 లక్షల అదనమని పేర్కొన్నారు. జన్యువ్యాధుల నిర్ధారణ, చికిత్సలో నిమ్స్ పురోగతి సాధించిందని ఆయన తెలిపారు.

డెస్క్